ప్రజాశక్తి
మంగళవారం 5 నవంబర్ 2024
8 పేజీలు

మోడల్ పారిశ్రామికవాడగా మల్లవల్లి

- అధికారులతో సమీక్షలో కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్
- బందరు పోర్టు నిర్మాణం అందరి లక్ష్యం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు కృష్ణాజిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ హాలులో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కును ప్రభుత్వం తీసుకువస్తోందని, జిల్లాలోని మల్లవల్లి 1122 ఎకరాల్లో మోడల్ పారిశ్రామికవాడ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లాలోని 239 కిలోమీటర్ల ఆర్అండ్‌బి రహదారుల గుంతలు పూడ్చడానికి రూ.14.76 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన గుడ్ గవర్నెన్స్ అందించడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి ఇన్‌ఛార్జి మంత్రులను ఏర్పాటు చేసి జిల్లాల అభివృద్ధిని సమీక్షిస్తున్నారని తెలిపారు. బందరు పోర్టు నిర్మాణం అందరి లక్ష్యమని, 15 నెలల్లో పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బందరు మండలంలోని 34 పంచాయతీల్లో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి పంపులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బందరు ఎంపి బాలశౌరి మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో కృష్ణా నది వరదలకు నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. వచ్చే ఏడాది ఈ పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 12 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే విధంగా కరకట్టలను బలోపేతం చేయాలన్నారు. డొంక రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇరిగేషన్, డ్రెయినేజీ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మచిలీపట్నం కాలేఖాన్‌పేట, శివగంగగుడి, చిన్నాపురం మీదుగా కమ్మవారి చెరువుకు వెళ్లే

(మిగతా 2లో)

వరదకు నష్టపోయాం...పరిహారం అందలేదు

- దాళ్వా సాగుకు నీరు విడుదల చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన బాధితులు

కృష్ణానది వరదలకు గృహాలు ముంపుకు గురై నష్టపోయిన తమకు ప్రభుత్వ పరిహారం అందలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పరిష్కారం ఇప్పించాలని కోరుతూ చల్లపల్లి మండలం ఆముదార్లంక ఎస్‌సి, బిసి కాలనీలకు చెందిన పలువురు మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జి.సుకన్య, సిహెచ్ బుజ్జిమ్మ, గాజులేటి సువార్తమ్మలు సమస్యను కలెక్టర్‌కు వివరించారు. వరద ముంపుకు ఇళ్లల్లోని విలువైన వస్తువులు దెబ్బతిన్నాయని చెప్పారు. తొలుత తమ పేర్లు ముంపు బాధితుల జాబితాలో ఉన్నాయని అధికారులు చెప్పారని పరిహారం మాత్రం అందలేదని తెలిపారు. సమస్యను స్థానిక, మండల అధికారుల వద్దకు తీసుకెళ్లినా పరిష్కరించడంలేదని వాపోయారు.

దాళ్వాకు నీరు ఇవ్వాలి

కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాలకు చెందిన పలువురు దాళ్వాకు నీరు విడుదల చేయాలని కోరుతూ వినతులు అందించారు. కృత్తివెన్ను మండలం

(మిగతా 2లో)

ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒగా లక్ష్మీనరసింహం

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో)గా ఎం.లక్ష్మీనరసింహం సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని డీఆర్‌వో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన డీఆర్‌వోకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనాతో పాటు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రూ.17 వేల కోట్ల విద్యుత్ భారాలపై

సిపిఎం వినూత్న నిరసన

నోటిఫికేషన్ కాపీలు దహనం

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల తాజా భారాలపై సోమవారం విజయవాడలో సిపిఎం ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం ఇచ్చిన రూ.6072 కోట్ల విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల ఆదేశాల తడి ఆరకుండానే నేడు తాజాగా మరో రూ.11 వేల కోట్లు అదనంగా ట్రూ అప్ చార్జీల భారం వేయడాన్ని, మొత్తం రూ.17 వేల కోట్ల విద్యుత్ భారాలను మోపడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ బీసెంట్ రోడ్‌లో ధర్నా నిర్వహించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు జారీ చేసిన రూ.11 వేల కోట్ల విద్యుత్ సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదన నోటిఫికేషన్ కాపీలను దహనం చేసి భారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ విద్యుత్ బాదుడును నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. సామాన్యుడిపై కూటమి పార్టీలు మోపుతున్న భారాలను ప్రతిబింబిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. మహిళలతో సహా పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజలు గొంతు కలిపారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, విఎంసిలో పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దకుండా ప్రజలను శిక్షించడం తగదన్నారు. మరో రూ.11 వేల కోట్ల భారం వేస్తూ నియంత్రణ మండలి పేరుతో పంపిణీ సంస్థలు

(మిగతా 2లో)

బీసెంట్ రోడ్డులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

కెఎస్ లక్ష్మణరావును గెలిపించండి

ఐలు ఆలిండియా కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తుళ్లూరు: గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల స్థానం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఐలు ఆలిండియా కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు కోరారు. సోమవారం హైకోర్టు వద్ద గుంటూరు, కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు నిరాడంబరంగా ప్రజలతో మమేకమై ఏ సమస్య తన దష్టికి వచ్చినా దాని పరిష్కారం కోసం కషి చేసే వ్యక్తి అని తెలిపారు. సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన లక్ష్మణరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మాధవరావు మాట్లాడుతూ 6వ తేదీతో పట్టభద్రుల ఓటు నమోదు గడువు ముగుస్తుందని, పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు హైకోర్టు కమిటీ కార్యదర్శి రమేష్, ఐలు నాయకులు కిరణ్, యుటిఎఫ్ నాయకులు యు.రాజశేఖర్, అడవి శ్రీనివాసరావు, సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు, నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ రామరాజు, ఎల్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు వద్ద గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం

బాలల సంరక్షణ కేంద్రాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ : బాలల సంరక్షణ కేంద్రాలు, ఇతర ఏదైనా చట్టం కింద లైసెన్సు తీసుకున్నప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టాల ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అదనపు జిల్లా పర్యవేక్షణాధికారి పి.జ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2015లోని సెక్షన్ 41 కింద, సవరించబడిన చట్టం 2021లోని సెక్షన్ 41 ప్రకారం, సవరించిన నిబంధనలు 2016, 2022లోని నిబంధన 21 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. నిర్దేశించిన ప్రొఫార్మాలో నింపిన దరఖాస్తుతోపాటు అన్ని కాపీలు జతచేసిన దరఖాస్తును ఈనెల 11వతేదీ లోగా సంచాలకులు, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధిబాలల సంక్షేమశాఖ, విజయవాడలోని కార్యాలయంలో అందజేయాలని కోరారు. పూర్తి వివరాలను http://wdcw.ap.gov.in వెబ్ సైటు ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ (లేదా) రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలని, సాఫ్ట్ కాపీలను cci.reg2024@gmail.com ద్వారా పంపాలని కోరారు. వివరాలకు అదనపు జిల్లా పర్యవేక్షణాధికారి విజయవాడ, ఎన్టిఆర్ జిల్లా, 77803 99779 వారిని, ఎం.రాజేశ్వరరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి, విజయవాడ, ఎన్టిఆర్ జిల్లా, 99480 57583 వారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆటోనగర్ గేట్ వరకు బందర్ రోడ్డు వెంబడి ఉన్న ఆక్రమణలను పోలీస్ సిబ్బంది సోమవారం తొలగించారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోతుందని, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని హాకర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తినాయుడు, ఏడిసిపి ప్రసన్నకుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యు.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్ రూ. 4 కోట్లు విరాళం

ప్రజాశక్తి-విజయవాడ: కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ఇబ్రహీంపట్నంలోని డా. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టీటీపీఎస్) రూ. 4 కోట్ల చెక్కును సోమవారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనాకు సంస్థ అధికారులు అందజేశారు. ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు మార్గనిర్దేశనం మేరకు నిధులు సమకూర్చినట్లు ఎన్‌టీటీపీఎస్ అధికారులు తెలిపారు. తాజాగా సమకూర్చిన నిధులతో విద్యుదుత్పత్తి కేంద్రానికి పరిసర ప్రాంతాలైన కొండపల్లి, ఇబ్రహీంపట్నం, ఈలప్రోలు, గుంటుపల్లి, జూపూడి, తుమ్మలపాలెం, మూలపాడు, కిలేశపురం తదితర గ్రామాల్లో సీఎస్ఆర్ కార్యకలాపాలు చేపట్టాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌ను కోరారు. ఈ గ్రామాల్లో ఇప్పటికే మొక్కలు నాటడం, వైద్య, వెటర్నరీ శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రిడ్ డిమాండ్ ఆధారంగా షెడ్యూల్ ప్రకారం బ్యాలెన్స్ 3 యూనిట్ల ఓవర్‌హాల్ ద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, ఎన్‌టీటీపీఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (సివిల్) సీహెచ్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై పూర్తి స్పష్టతతో పరిష్కరించినప్పుడే అర్జీదారులు సంతృప్తి చెందడంతో పాటు అర్జీలు పునరావృతమయ్యే అవకాశం ఉండదని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అర్జీదారుల నుండి 128 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిసిపిలు కె.ఉమామహేశ్వరరాజు, ఉదయారాణి, తిరుమలేశ్వరరెడ్డి, కృష్ణమూర్తినాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 78 ఫిర్యాదులను స్వీకరించారు.

విఎంసికి 14 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 14 ఫిర్యాదులను స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగానివి 5 ఫిర్యాదులు, ప్రజారోగ్యానికి 2, ఇంజనీరింగ్‌వి 2, రెవిన్యూవి 3, ఎస్టేట్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చాయి. అలాగే వరదల సంబంధిత ఫిర్యాదులనూ అధికారులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ బి చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సజన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సుపరింటంగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ కంప్యూటర్ ల్యాబ్స్‌ను ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదక్షతతో రాబోయే ఐదేళ్లలో పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందనుందన్నారు. ట్యాక్స్ పేయర్స్‌తో ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించే బాధ్యత తీసుకుంటున్న చార్టెడ్ అకౌంటెట్స్ సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటో మొబైల్ ఇండస్ట్రీ నుంచి టూరిజం వరకు అనేక పరిశ్రమలు రాబోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎన్.నెట్టా రవికిషోర్, వైస్ ఛైర్మన్ కె.నారాయణ, మాజీ ఛైర్మన్లు అక్కయ్య నాయుడు, వి.నరేంద్రబాబు, జి.శ్రీనివాసరావు, కె.పూర్ణచంద్రరావు, సెక్రటరీ యు.జయంత్ తదితరులు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

విజయవాడ బ్రాంచి ఆఫీసులు -

-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.

-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్‌ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.

- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.

- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 886.83 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

VIJAYAWADA AREA CELL NO- 80088 12798

మొదటిపేజీ తరువాయి

సిపిఎం వినూత్న నిరసన

విడుదల చేసిన నోటిఫికేషన్‌తో 2023 -24లో వినియోగించుకున్న విద్యుత్‌పై ప్రతి యూనిట్‌కు 50 పైసల నుండి రూ.2 50 వరకు ప్రజలపై భారం పడుతుందన్నారు. గతవారం ఇచ్చిన ఆదేశాల్లో 2022-23లో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్‌కు రూ.1.50లకుపైగా అదనపు సర్దుబాటు ఛార్జీలను 15 నెలలపాటు వసూలు చేస్తారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలులో నత్తనడక నడుస్తున్న కూటమి ప్రభుత్వం... భారాల విషయంలో మాత్రం దూకుడుగా సాగుతోందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అవినీతి, అక్రమాలకు కూటమి ప్రభుత్వం ఆమోదముద్ర వేసి ప్రజల నెత్తిన వేయటం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలన్నారు. గత ప్రభుత్వం బడా కంపెనీలకు చెల్లించిన అక్రమ సొమ్మును తిరిగి రాబట్టాలని, అడ్డగోలు ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ కంపెనీతో సోలార్ విద్యుత్‌పై చేసుకున్న అక్రమ ఒప్పందాలకు టిడిపి కూటమి ప్రభుత్వం ఆమోదముద్ర వేయటం భావ్యం కాదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తూ రూ.11 వేల కోట్లకు విడుదల చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని, దీనిపై సిఎం తక్షణం స్పందించి విద్యుత్ బాదుడుని ఆపి హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యుత్ రంగానికి నిధులు కేటాయించి ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే విద్యుత్ భారాలపై ఐక్య ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు, కోటా కళ్యాణ్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, తూర్పు సిటీ కమిటీ ఇన్చార్జి పి.కృష్ణ, నాయకులు కె.దుర్గారావు, ఎన్‌సిహెచ్ సుప్రజ, ఎ.కమల, టి ప్రవీణ్, వై సుబ్బారావు, వై రమణ, బి లక్ష్మణ, భూలోకం, మురళి, సీతారాములు, సూరిబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరదకు నష్టపోయాం... పరిహారం అందలేదు

చినపాండ్రాక, నీలిపూడి, మునిపెడ, బంటుమిల్లి మండలం పెదుర్రు, ఆముదాలపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షాలకు ఖరీఫ్ పంటలు దెబ్బతిందని,ఈ గ్రామాల్లోని చౌడు భూములున్న రెండోపంట అపరాలు పండవని తెలిపారు. నీరు విడుదల చేసి దాళ్వాకు అవకాశం కల్పిస్తేనే మొదటి పంట సాగు వలన వచ్చిన నష్టాన్ని కొంత వరకు పూడ్చుకోగలమని తెలిపారు. ఈ సమ స్యపై ఆయా గ్రామాలకు చెందిన రైతులు వై.రమేష్, పుప్పాల నరసింహారావు, వెంట్రప్రగడ సురేష్, భోరిగేడ్డి శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్ తదితరులు వినతిపత్రం అందించారు.

మోడల్ పారిశ్రామికవాడగా మల్లవల్లి

మార్గంలో రూ.40 లక్షలతో చేపట్టిన గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దాళ్వాకు నీరు విడుదల

కృష్ణాజిల్లాలో దాళ్వా సాగుకు అవసరమైన నీరు విడుదల చేయాలని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో తీర్మానించారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. కృష్ణానది వరద నియంత్రణ, డ్రెయినేజీ వ్యవస్థ ఆధునీకరణపై ఎంపి బాలశౌరి, దాళ్వాకు సాగునీరు విడుదల అంశాన్ని అవనిగడ్డ ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ సమావేశంలో ప్రస్తావించారు. ఈ అంశాలతో పాటు ఆర్‌అండ్‌బి, పంచాయతీ రోడ్ల అభివృద్ధి, పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ అంశాలపై ఇంఛార్జి మంత్రి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత, దాళ్వా సాగుకు, వేసవిలో తాగునీటికి అవసరమైన నీటిపై నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కృష్ణా వరద డ్యామేజీ వర్కుల్లో భాగంగా కృష్ణానది కరకట్ట రోడ్డు, ఔట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మాణానికి రూ.450 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు రాగానే కృష్ణాలో 15 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేందుకు అనువైన, బుడమేరులో 35 వేల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని మళ్లించడానికి అవసరమైన డిజైన్లను రూపొందించనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, పామర్రు, పెడన ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లా ఇంఛార్జి డిఆర్‌వో శ్రీదేవి, జడ్పీ సిఇవో కన్నమనాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎమ్మెల్యేలు గైర్హాజరు

జిల్లాలోని ఇంఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాస్ తొలిసారిగా నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. గన్నవరం, గుడివాడ, పెనమలూరు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, బోడే ప్రసాద్‌లు గైర్హాజరయ్యారు. యార్లగడ్డ, వెనిగండ్ల రాము స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో సమావేశానికి హాజరు కాలేపోయినట్లు తెలుస్తోంది.

NOTICE
UNDER ORDER 21 RULE 22 OF C.P.C
IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P.NO: 366 / 2022 IN
O.S.NO: 267 / 2012

BETWEEN:-
Sarikonda Trilok Chand,
S/o. Kotam Raju,
Resident of Door No: 74-65-45,
Ganesh Residency, Mega Town Ship,
Patamata, Vijayawada - 520010. … DHR
AND
1. Kona Srinivas & 2.Kona Sriram,
S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada - 520010. … JDR's 1 & 2

The above said JDR's 1 and 2 are hereby directed to appear before the Hon'ble court on 11-11-2024 at 10.30 A.M personally or through advocate and to file counters if any against the above petition, if not the JDR's 1 and 2 will be decided exparte.

Hearing Date: 11-11-2024

Shaik Abdul Rasheed, B.Com, LL.M.,
Advocate,
Door No: 30-9-12,
Namburi Vari Street,
Durga Agraharam, Eluru Road,
Vijayawada - 520 002.
Cell No - 9440496347

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. No. 157/2017 I.A. No. 252/2024

Between :
Nannamu Prabhudas .... Petitioner
And
Kurimella suvarna Bai and others
..... Respondents

To,
R8) Nannamu RamaDevi
W/o Nannamu Chandramouli.
R9) N.Harileela, W/o Sudeesh,
D/o Late Nannamu Chandra Mouli
R10) Nannamu Hari kishan Mouli
D/o Late Nannamu Chandramouli.
R11) Nannamu Hari Deep Mouli S/o Late Nannamu Chandra Mouli,
Residents 8 to 11 are R/o D.No. 28-25-11, Nasarulla Khan Street, Arundel peta, Vijayawada - 520002. NTR District.

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన నన్నము చంద్రమౌళి గారు చనిపోయినందున వారి వారసులుగా 8 టు 11 రెస్పాండెంట్స్ చేర్పించుటకు, 8 టు 11 రెస్పాండెంట్స్‌కు ఎట్టి అభ్యంతరములు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 13-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

విజయవాడ.
ది.2-11-2024

ఇట్లు
టి.అజయ్‌కుమార్,
అడ్వకేట్,
దేవినగర్, విజయవాడ-11.
సెల్ నెం: 99480 77602.

ప్రకటన

మా క్లయింట్స్ అయిన గరుగు (లేట్) శ్యామసుందరరావు గారి కుమారులైన 1) గరుగు శ్రీనివాసరావు 2) గరుగు ఆనంద్‌కుమార్ 3) గరుగు దుర్గా నాగేంద్రకుమార్, డోర్ నెం. 41-20/3-84, వల్లూరి వారివీధి, కృష్ణలంక, విజయవాడ - 13. సెల్ నెం. 9949894227 వారి సంజాయిషీ పొంది తెలియజేయునది.

మా క్లయింట్స్‌లో 1వవారు అయిన గరుగు శ్రీనివాసరావు గారు ది. 28-10-2024వ తేదీన ఉదయం 9 గం.లకు వన్‌టౌన్‌లో బ్యాంకులోను నిమిత్తం బైక్‌పై ఇంటి నుండి బయలుదేరి వెళుచుండగా కృష్ణలంక పోలీస్‌స్టేషన్ సమీపంలోని మసీదు దగ్గరకు వచ్చే సరికి బైక్ స్కిడ్ అయి క్రింద పడిపోయినాడు. ఆ సమయంలో అతని చేతిలో వున్న కవరులో ది. 2-11-1995 సం॥లో మండేపూడి సత్యనారాయణ గారి కుమారుడైన లక్ష్మణరావు గారి వలన క్రయం పొందిన డాక్యుమెంట్ నెం. 2439/1995 మరియు దీనికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 2789/1989 మరియు ఇతర కాగితాలు కూడా వున్నవి. ఆ సమయంలో సదరు శ్రీనివాసరావు క్రింద నుండి లేచి కంగారుగా కాగితాలు వున్న కవరుతో వన్‌టౌన్ వెళిపోయి అక్కడ కవరులోని కాగితాలు పరిశీలించగా అందులో లింక్ డాక్యుమెంట్ 2789/1989 కనిపించలేదు. వెంటనే తిరిగి తాను పడిపోయిన ప్రదేశానికి వెళ్ళి పరిశీలించగా లింకు డాక్యుమెంటు దొరకలేదు. చుట్టుప్రక్కల వారిని విచారించినా సదరు డాక్యుమెంటు దొరకలేదు. కావున ఎవరికైనా సదరు లింకు డాక్యుమెంటు నెం. 2789/1989 దొరికిన యెడల మా క్లయింట్స్ అడ్రస్‌కు గానీ, ఈ క్రింది నా అడ్రస్సుకు గానీ ఫోన్ చేసి అందజేయగలరు.

విజయవాడ.
ది.4-11-2024

ఇట్లు
టి.ఉమామహేశ్వరరావు,
ఎస్.వెంకటేశ్వరరావు,
అడ్వకేట్స్,
ఆర్.పి.టవర్స్, జయప్రకాష్‌నగర్,
విజయవాడ - 520008.
సెల్ నెం. 98490 58922.

విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే : ఎస్‌పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ ఆర్. గంగద రావు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు రెండు విభాగాలుగా నిర్వహించినట్లు కేటగిరి ఒకటి (స్కూల్స్/కాలేజీలు) 'సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర"అంశంపై నిర్వహించామని, ఈ విభాగంలో విజేతలుగా నిలిచి మొదటి బహుమతి పొందిన సునిధి పట్నాయక్ (నాగాయలంక) 5 వేలు , వీరవల్లి చెందిన కె. నాగ దినేష్ రెండవ బహుమతి 3 వేలు, హనుమాన్ జంక్షన్ ఎం. ప్రతిమ మూడవ బహుమతి 2 వేలు సాధించారన్నారు. అలాగే కేటగిరి రెండవ విభాగంలో పోలీసు పిల్లలు/పోలీసు సిబ్బందికి 'నేటి సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు"అనే అంశంలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఘంటసాలకు చెందిన విద్యార్థులు ఉప్పాల వార్షిత కీర్తి మొదటి, చిలకలపూడిరెడ్డి చరణ్ తేజ్ రెండవ బహుమతి ,సాదించారన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

మీకోసంలో 42 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లాలో ప్రజలు ఎదుర్కొనే ఎలాంటి సమస్య అయినా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి, వారి సమస్యకు పరిష్కారం పొందవచ్చని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు .అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా పోలీసులు దష్టికి తీసుకురావాలని తద్వారా విచారణ నిర్వహించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ రకాల సమస్యలపై మీకోసం కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు తెలిపారు.

108 వాహనంలో ప్రసవం

ప్రజాశక్తి-గన్నవరం : ఓ గర్భిణీ108 వాహనంలో పండంటి శిశువుకు జన్మని చ్చింది. సోమవారం ఈ సంఘ టన సూరంపల్లి ఏరియాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో నివాస ముంటున్న యుపి రాష్ట్రానికి చెందిన ఎల్ అండ్ టి మిషనరీ మెకానిక్ భగవాన్ దేవ్ భార్య పోలే లక్ష్మి ప్రసవ నొప్పులతో బాధపడుతున్న క్రమంలో 108 వాహానానికి ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది హుటాహుటిన సూరంపల్లి గ్రామానికి చేరుకొని ప్రసవ నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించే క్రమంలో మార్గం మధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండ టంతో 108 సిబ్బంది వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. వాహనంలో తల్లికి బిడ్డకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కాన్పు చేసిన 108 వాహన ఈఎమ్ టీ. వెంకయ్య, ఫైలెట్ శ్రీనివాసరావుని గ్రామస్థులు, గర్భిణీ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫేక్ కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : డిజిటల్ అరెస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ కు రిప్లయ్ ఇవ్వవద్దని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. కోడూరు మండలంలో గత కొద్ది రోజులుగా సైబర్ క్రైమ్ నేరగాళ్ల నుంచి అనేక ఫేక్ నెంబర్లతో ఫోన్లు చేసి, మీ వివరాలు మీ బంధువుల వివరాలు తెలిపి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, దుర్భాష లాడుతున్నారని తెలిపారు. మోసగాళ్లు తాము సిబిఐ , కస్టమ్స్, నార్కోటిక్స్ స్పెషల్ సెల్ మొదలైన ప్రభుత్వ సంస్థలకు చెందిన అధికారులమని ఫోన్ చేసి నమ్మిస్తారని మీ పై కేసు నమోదు అయ్యినట్లు దర్యాప్తు పేరుతో మిమ్మల్ని వీడియో కాల్ లో బంధించి భయభ్రాంతులులకు గురి చేసి అధిక మొత్తంలో డబ్బులు కాజేస్తారన్నారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి పార్సిల్ పేరిట వచ్చే ఫేక్ కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సహాయం పోలీస్ స్టేషన్ ను లేక 1930 కు ఫోన్ చేసి సంప్రదించాలని, పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలు తప్పక పాటించాలని కోరారు.

ముళ్లపొదలు తొలగింపు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల శివారు గృహ నిర్మాణ శాఖ గోడౌన్ సమీపం నుంచి మల్లాయి చిట్టూరు వెళ్లే రహదారి కి ఇరువైపులా భారీగా పెరిగిపోయినా ముళ్ళ చెట్లను తొలగించే పనులను గ్రామ ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, టిడిపి నేత పరిసే చలపతి స్థానిక రైతులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రెండు కిలోమీటర్ల మేర ముళ్ల పోదలు తొలగించే కార్యక్రమం జరుగు తుందని సుమారు లక్ష వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు చేరవేసుకునేందుకు రహదారికిరువైపులా ముళ్ళకంచలు పెరిగిపోవడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో రైతులు వేమూరి వెంకటేశ్వరరావు, మిక్కిలినేని మధు, వీర్ల రాంబాబు, గంజి రఫీ, దోనేపూడి కిషోర్, దోనేపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్ ఆయనపూడి భాను

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన గోవాడ లక్ష్మీ కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ వారి చేయూత అందించారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ శాఖ వారు అందించిన గహ ఉపకరణ వస్తువులు అందించారు. కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం కూర కాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖా సభ్యులు జొన్నా రవిశంకర్, రేపల్లె యోగ ప్రకాష్, గోనా వేణుగోపాలరావు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలని వినతి

ప్రజాశక్తి ఘంటసాల : కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం రూ.20 వేలు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు డిమాండ్ చేశారు. ఘంటసాల మండలం పరిధిలోని దేవరకోట గ్రామ సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి కాంతారావుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు నాయకులు హనుమానుల సాయి బాబు పాల్గొన్నారు. అలాగే చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ కు వినతిపత్రం సోమవారం సమర్పించారు.

ఇసుక క్వారీకి అనుమతివ్వొద్దని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని వెలివోలు శివారు చీడేపూడిలో ఇసుక క్వారీకి అనుమతి ఇవ్వ వద్దు అంటూ అంటూ స్థానిక రైతులు డిప్యూటీ శాసిల్దార్ శ్రీవాణికి సోమవారం అర్జీ సమర్పించారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన సొసైటీ లంక భూమిలో 136 కుటుంబాల వారు వివిధ రకాల పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని తమకు ఆ భూమి తప్ప వేరే భూమి లేదని వివరించారు. ఆ భూమిలో పంటలు పండకపోతే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటామని వ్యక్తం చేశారు.ఆ లంక ప్రక్కనే ఇసుక రీచ్ కి అనుమతిస్తే విచ్చలవిడిగా ఇసుక తవ్వ టంతో భూగర్భ జలాలు అంతరించిపోయి ఉప్పు నీరు చేరి లంక భూములు చౌడుబారి పంటలు పండవని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మా సమీపంలోని లంక ప్రాంతాలకు ఉప్పు ఉప్పు నీరు రావటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. లంక భూములలో పంట పండే అవకాశం కోల్పోతామని విచారం వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కుంపటి కష్ణారావు, పెనుముచ్చు కష్ణారావు, పెనుముచ్చ రాజారత్నం, ఇంటూరి కష్ణ, ఈ పూరి ఈశ్వర్ రావు, పెనుమత్స అశోక్ తదితరులు ఉన్నారు.

డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు గ్రామాల్లోని ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఇఇ గుమ్మడి రత్నశ్రీ, హౌసింగ్ డిఇ యం రామోజీ నాయ క్‌లు సోమవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ మార్చి 2025 వరకు పిఎంఏవై 1.0 లబ్ధిదారుల కు కేంద్రం నుండి మంజూరు అయిన 1,80,000 రూపాయలు పొందడానికి అవకాశం వుంటుందన్నారు. పిఎంఎవై 2.0 ఏప్రిల్ 2025 నుండి ప్రారంభం కానుందని, కావున ఈ నవంబర్ 30 వరకు ప్రతి గ్రామం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అర్హులైన లబ్ధి దారులను గుర్తించి, దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు పరిశీలిస్తున్న గృహ నిర్మాణశాఖాధికారులు

బ్లాక్ మార్కెట్‌కు గ్యాస్ సిలిండర్లు

- వినియోగదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-కంకిపాడు : గ్యాస్ సిలిండర్స్ పక్కదారి పడు తున్నాయి. గ్యాస్ బుక్ చేసుకున్న కస్టమర్ కి రోజులు తరబడి గ్యాస్ ఇవ్వకుండా హెూటళ్లకు మాత్రం బ్లాక్‌లో సరఫరా చేస్తున్నారు. పెనమలూరు మండలం గంగూ రులో హెూటల్స్‌కి గహాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌లను డెలివరీ బాయ్స్ సరఫరా చేస్తున్నారు, హెూటల్స్కి డొమెస్టిక్ సిలిండర్స్ కాకుండా ఓన్లీ కమర్షి యల్ సిలిండర్స్ మాత్రమే సరఫరా చేయాలి. కానీ కంకిపాడు, పెనమలూరు మండలాల్లో అన్ని హెూటల లోనూ చిన్న సిలిండర్స్ దర్శనమిస్తున్నాయి. సామాన్య ప్రజలు గ్యాస్ బుక్ చేసుకుని గ్యాస్ సిలిండర్ కోసం గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నా గ్యాస్ బుక్ చేసుకున్న కస్టమర్స్ మాత్రం దొరకని నెలకొంది. గ్యాస్ సిలిండర్ వ్యాపారస్తులకు మాత్రం ఫోన్ చేసిన పది నిమిషాల్లో అందిస్తున్నారు.

పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు పుట్టినరోజు వేడుక పార్టీనాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చినఓగిరాలలో ఆయన నివాసంలో కలసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది కుటుంబరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల మధ్య కుటుంబరావు కేక్ కట్చేసి తనకు శుభాకాంక్షలు తెలియచేయడానికి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ఎంపికి వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని)కు సోమవారం వినతిపత్రం అందజేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించి 1996 అప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందని, సిపిఐ పార్లమెంట్ సభ్యులు గీత ముఖర్జీ నేతృత్వంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ అధ్యయనం చేసి ఏడు సిఫారసులను చేసిందన్నారు. అంటే దాదాపు 30 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు బిల్లు ఆమోదం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయని గుర్తు చేశారు. జాతీయ మహిళా సమాఖ్య పిలుపులో భాగంగా నవంబర్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని విజయవాడ ఎంపికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.దుర్గా కోటేశ్వరిరావు, బంక ఝాన్సీ లక్ష్మి, విజయవాడ నగర అధ్యక్షులు ఓర్స్ భారతి, నగర సహాయ కార్యదర్శి నీలాపు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

వసంత, గన్నె పర్యటన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రుద్రవరం, కుదప గ్రామాల్లో మైలవరం ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాదు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) పర్యటిం చారు. రుద్రవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వడ్డే రామా రావు గృహ ప్రవేశం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుదప గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బొలగాని శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె విజయబాబు, విజయవాడ పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, రుద్రవరం, కుదప గ్రామనాయకులు పాల్గొన్నారు.

8 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - కంచికచర్ల : కీసర మునేటి నుండి సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహశీల్దార్ జాహ్నవి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక లోడింగ్ చేసిన ట్రాక్టర్లు కంచికచర్ల వైపు వస్తుండగా కీసర సమీపంలో ఆపి అనుమతి పత్రాలు అడగ్గా, డ్రైవర్ల వద్ద అవేమి లేకపోవటంతో 8 ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లపై విచారణ జరిపి తగు చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు తహశీల్దార్ తెలిపారు.

పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు...

మట్టి అక్రమ తవ్వకాలపై స్పందనలో ఫిర్యాదు

ప్రజాశక్తి - జి.కొండూరు : గత ప్రభుత్వంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి, గన్నవరం నియోజకవర్గ పరిధిలోని కొన్ని గ్రామాల్లో భారీ స్థాయిలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగాయని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డిఆర్ఒకు ఫిర్యాదు చేశారు. తాడేపల్లి గ్రామస్తుడు మెండెం జమలయ్య. విజయవాడ రూరల్ మండలం వేమవరం, తాడేపల్లి, కొత్తూరు రెవెన్యూ పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయని ఇప్పుడు ఆ మట్టి క్వారీలు పెద్ద చెరువులా తయారయ్యాయని ఇటీవలే పొలానికి వెళ్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు క్వారీ గోతుల్లో పడి మృత్యువాత పడుతున్నారని స్పందన కార్యక్రమంలో డిఆర్ఒ లక్ష్మీ నరసింహకు వివరించారు. 2019 నుండి 24 వరకు అక్రమంగా కొత్తూరు, తాడేపల్లి వేమవరం పరిధిలోని రెవెన్యూ భూముల్లో, పేదల అసైన్డ్ భూముల్లో పాతపాడు నుండి వెలగలేరు వరకు పోలవరం కాలువ కట్ట మట్టి రెవెన్యూ పోరంబోకుతో బాటు తాడేపల్లి ఆర్ఎస్ 248 235 234 ఇరిగేషన్ భూములలో సుమారుగా 30,40 మీటర్ల లోతు తవ్వకాలు జరిగాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో మెండెం జమలయ్య ఫిర్యాదు మేరకు అప్పటి కలెక్టర్ ఢిల్లీ రావు అక్రమ తవ్వకాలు జరిగే క్వారీలో పర్యటించి ఈ తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసికోవాలని కమిషనర్ అఫ్ పోలీస్ వారికీ ఆదేశాలు కూడా జారిచేశారు. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. జి కొండూరు మండల పరిధిలోని వెలగలేరు గ్రామాల్లో అసైన్డ్ భూముల్లో భారీ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అప్పటి జిల్లా సబ్ కలెక్టర్ అతిథిసింగ్ వస్తే మట్టి క్వారీలోకి వెళ్లకుండా రోడ్డును తవ్వేసి ముళ్ళకంచెలు వేసి అడ్డుకున్నారని అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకోలేదని జమలయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

అధికారులకు ఫిర్యాదు చేస్తున్న జమలయ్య

మట్టి తవ్వుతున్న దృశ్యం (ఫైల్)

8న సంక్షేమ బోర్డు ప్రారంభించాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించి పథకాలు కొనసాగించాలని కోరుతూ 8న ధర్నా చౌక్‌లో ఆందోళన చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.బాబూరావు పిలుపునిచ్చారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెంబర్ 1214 ఇచ్చి నిలుపుదల చేసిందన్నారు. పథకాల అమలు కోసం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళనలు చేసి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో 8న అన్ని పట్టణ మండల కేంద్రాల్లో ఆందోళన చేసి తహశీల్దార్‌కు, లేబర్ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని బిల్డింగ్ వర్కర్స్ (సిఐటియు) జిల్లా కమిటీ పిలుపునిచ్చిందన్నారు. విజయవాడ నగరంలో నిర్మాణ రంగంలో 36 రకాలు వత్తుల్లో వేలాదిమంది కార్మికులు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అనేక దశాబ్దాలు గా పోరాడి 2009 లో సంక్షేమ బోర్డు సాధించుకున్నామని 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం బోర్డు ద్వారా వచ్చే దుర్మార్గంగా పథకాలను ఆపివేసిందన్నారు. అనంతరం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. **మైలవరం :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మాదు శ్రీనివాసరావు, ధరణికోట వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ గ్రంథాలయంలో మెమో నెంబర్ 1214 రద్దుచేసి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించి పథకాలు కొనసాగించాలని కోరుతూ ఈ నెల 8న ఆందోళనతో పాటు తహశీల్దార్ లేబర్ అధికారులకు వినతి పత్రాలు ఇద్దాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మైలవరం టౌన్ నాయకులు మాగిశెట్టి సురేష్ లు పాల్గొన్నారు.

సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్‌కు అంబేద్కర్ అవార్డు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు గానూ గ్రేస్‌మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు అందజేశారు. విజయవాడకు చెందిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యాన విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆ సంస్థ నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాల నేషనల్ చైర్మన్ యువి.రత్నం మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా ఎంతో మందికి జరిగిన సేవా కార్యక్రమాలను గుర్తించి, ఇటీవల వచ్చిన వరద ప్రాంతాల్లో వరద బాధితులకు చేసిన సహాయాన్ని గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా డాక్టర్ ఎలీషాకు జ్ఞాపికను, ప్రశంసాపత్రం అందజేసి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నందిగామ ఇన్చార్జి రమాదేవి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పి మురళీకృష్ణ, జాషువా ఫౌండేషన్ చైర్మన్ యోహాను, కళా రంగ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతులు చేపట్టండి మహా ప్రభో

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పైపులైన్ లీకేజీ కారణంగా కొన్ని నెలలుగా పైప్ లైన్ ద్వారా లీకైన నీటితో రోడ్డు బురదమయంగా మారి నిత్యం ఎవరో ఒకరు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారని తక్షణమే పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని పుట్టం పుల్లారావు, సిపిఎం నాయకులు కోరారు. మండలంలోని పేర్ మహమ్మద్ పేట గ్రామంలో పుట్టం పుల్లారావు హోటల్ జగ్గయ్యపేట వెళ్లే అడ్డరోడ్డు వద్ద భూమిలోని వాటర్ పైపులైను లీకేజీ అయ్యింది. ఈ విషయంపై అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పినప్పటికీ ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులుకు విషయాన్ని వివరించారు. దీంతో తక్షణమే స్పందించిన జూనియర్ అసిస్టెంట్ నాగులు సంఘటన స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భం గా తక్షణమే పైప్‌లైన్ మరమ్మతులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీని పరిశీలిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నాగులు, తదితరులు

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : సిఐ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మోతాదుకు మించి మద్యం సేవించి మోటర్ వాహనాలు నడపడం వల్ల ధన, ప్రాణనష్టం జరుగుతుందని కొత్తపేట పోలీసు స్టేషన్ సిఐ కొండలరావు మందు బాబులకు హితబోధ చేశారు. చిట్టినగర్ సెంటర్‌లో 'డ్రంక్ అండ్ డ్రైవ్' కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట ఎస్ఐ హరి ప్రసాద్ వాహనాల చోదకులను నిలువరించి బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా మోతాదు మించి మద్యం సేవించి వాహనాలు నడువుతున్న వారికి కేసులు రాశారు.

దుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణా మంత్రి పొన్నం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, దుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా ఇఒ శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - భవానిపురం : 45వ డివిజన్ సితార పరిధిలోని ఆటో డ్రైవర్ చిలకపల్లి వెంకట్రావు (58) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు. నిరుపేదలైన వెంకట్రావు కుటుంబానికి ఎంఎల్ఎ కార్యాలయ సిబ్బంది సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

కమ్యూనిటీ హాలు ప్రారంభం

ప్రజాశక్తి - జి కొండూరు : మండలంలోని వెంకటాపురం గ్రామంలో 25 లక్షల ఎంపి నిధులతో నిర్మించిన ఎస్సి ఏరియాలోని కమ్యూనిటీ హాల్ భవనాన్ని సోమవారం ప్రారంభించారు ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రాథమిక క్రమంలో నిధుల సౌలభ్యాన్ని బట్టి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంలో 22.5 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం సాధ్యమైనంత ఎక్కువగా నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికలకు ఓటు హక్కు నమోదు టిడిపి సభ్యత్వ నమోదు త్వరగా చేయాలని కూటమి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాలికలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో 'సెయింట్ జాన్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : పుస్తక పఠనంలో జ్ఞానసంపద ఎంతో వుంటుందనీ, ఆ విజ్ఞానాన్ని క్విజ్, వివిధ పోటీ పరీక్షలలో నిలబడి కీర్తి శిఖరాలను చేర్చుతుందని స్థానిక వి.యస్. సెయింట్ జాన్స్ పాఠశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ వెల్లడించారు. విజయవాడ ,సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన బ్రదర్. జేమ్సు మోమెరియల్ 37వ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో వి. యస్. సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రథమ స్థానం కైవసం చేసుకు న్నారు. రెవ. జిమ్మీ కురియోకోస్, సూర్యనారాయణ మార్గదర్శకత్వంలలో శిక్షణ పొందిన 8వ తరగతి విద్యార్థిని ఎన్ .ఆరాధ్య , 7వ తరగతి విద్యార్థిని ఎ గాయత్రి కృష్ణ , ఆరవ తరగతి విద్యార్థిని కష్ణ దీపు పాల్గొన్నారు. ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి మొత్తం 16 జట్లు పాల్గొనగా ఈ పోటీలు ఆద్యంతం మిక్కిలి ఉత్కంఠగా కొనసాగిన తరువాత తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించారని వారికి 7000 నగదు బహుమతి , రోలింగ్ ట్రోఫీ, పతకాలను అందజేశారని పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్‌కుమార్ వెల్లడించారు. గెలుపొందిన విద్యార్తులను రెవ. బ్రదర్ భల్లాజోసఫ్ , రెవ. బ్రదర్. జయబాలన్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు అభినందించారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో హెూమియోపతి వైద్య నిపుణులు వారణాసి గాయత్రి ప్రసాద్ కుమారుడు మురళీకష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు భోజనాలు అందజేశారు. సోమవారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగ మిత్ర కె.డి.వి.ఎన్ శ్రీనివాస్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి కొత్త సుబ్బారావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

గుంతలు లేని రహదారులే లక్ష్యం : మంత్రి వాసంశెట్టి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపుదిద్దుకో నుందని, ఆ దిశగా గుంతలు లేని రహదారులే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, కర్మాగా రాలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కాలేఖాన్ పేట శివగంగగుడి వద్ద చిన్నాపురం మీదుగా కమ్మవారి చెరువుకు వెళ్లే రహదారి మార్గంలో 40 లక్షల రూపాయల వ్యయంతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివ కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి లతో కలిసి జెసిబికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ జిల్లాలో 96 రహదారుల్లో 33 కోట్ల రూపాయల ఖర్చుతో గుంతలు

రోడ్డురోలర్ నడుపుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, పక్కన మరో మంత్రి వాసంశెట్టి సుభాష్

పూడ్చే కార్యక్రమం మంజూరైందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి అన్ని పనులు పూర్తవుతాయన్నారు.

'మీకోసం' అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో సోమవారం మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కోర్టుదిక్కర కేసులలో జాప్యం చేయరాదని, వకాలత్ లు దాఖలు చేయడంలో జాప్యం చేయడం పట్ల కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేస్తూ ఇరిగేషన్ అధికారులను మందలిం చారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ ఇంచార్జ్ శ్రీదేవి, బందర్ ఆర్డీవో కే స్వాతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ వి పార్వతి, డిపిఓ జె అరుణ, డిఎం సివిల్ సప్లై సజన, డ్వామా పిడి శివప్రసాద్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సి హెచ్ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పరిధిలోని పాతమాజేరులో ఇటీవల మృతి చెందిన కూటమి కార్యకర్త చలమలశెట్టి సూరిబాబు కుటుంబాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సోమవారం సాయంత్రం పరామర్శించారు. స్థానిక నాయకులు అందించిన ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయలను మతుని కుటుంబానికి వెంకట్రామ్ అందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కన్వీనర్ బండి నాగార్జున, టీడీపీ గ్రామ కన్వీనర్ ఆరేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కమ్మిలి పెదబాబు, బొర్రా అగ్గిరాముడు, తుమ్మలగుంట గోపాలకష్ణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం అందిస్తున్న వెంకట్రామ్

వరికోతలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో పలు గ్రామాల్లో వరి కోతలు ఊపందుకున్నాయి. కాల వ్యవధి తక్కువ ఉన్న విత్తనాలు వేసిన రైతుల పొలాలు పంట తయారు కావటంతో కోతలు ప్రారంభించారు. కవుతరం, వేమవరం బలరాంపురం, ఉలవలపూడి గ్రామాల్లో ముమ్మరంగా పోతలు మిషన్ల ద్వారా పనులు ప్రారంభించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ముస్తాబు

ప్రజాశక్తి-మోపిదేవి : రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నాగులచవితి వేడుకలకు ముస్తాబైంది. వేలాదిగా తరలించే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలు డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ్ వరప్రసాదరావు పేర్కొన్నారు. భక్తులకు స్వామివారి దర్శనం ఉచితంగా అందించ డంతోపాటు నాగ పుట్ట వద్ద ప్రతి ఒక్క భక్తుడు పాలు పోసుకుని మొక్కులు తీర్చుకుని స్వామిని దర్శించుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీస్ శాఖ సహకారంతో భారీ బందోబస్తుల నడుమ ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డిఎస్పి మురళీధర్ మాట్లాడుతూ 135 మంది సిబ్బంది చేత బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు మజ్జిగ, అన్నప్రసాదం అందిస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. దాదాపు 40 నుంచి 50 వేల మంది భక్తులు నాగుల చవితి వేడుకలకు వస్తారని అధికార యంత్రాంగం అంచనావేసింది. వివిధ సుదూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు రేపల్లె వైపునుంచి పులిగడ్డ మీదుగా 216 జాతీయ రహదారి నుంచి బందరు మీదుగా చేరుకోవచ్చు.



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో హేలాషారోన్

భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : రీసర్వే భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు భూయజ మానులు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలాషారోన్ అన్నారు. రీసర్వే భూసమస్యల పరిష్కారంలో భాగంగా పెదఓగిరాలలో సోమవారం గ్రా మసభ నిర్వహించి భూ యజమానుల నుండి సమస్యలు తెలుసుకుని అర్జీలు స్వీకరిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సహ సంభంద సర్వే నంబరు సవరణ, పట్టాదారుపేరు తప్పునమోదు ఉన్నచో సవరణ, ఫీల్డ్ విభజన, నమోదు, ఎల్పీఎం విస్తీర్ణంలో వ్యత్యాసమలు, తప్పుగా నిర్వహిం చిన ఎల్పీఎం వ్యత్యాసాల పునరుద్ధరణ, పట్టాదారు పేరు, తండ్రి, భర్తపేర్లు, భూమి స్వభావము, విరణ తప్పుగా నమోదు, పట్టాభూమి 22ఏ నిషేదిత భూముల జాబితా లో తప్పుగా నమోదయితే పున రుద్ధరణకు ధరఖాస్తులు స్వీరించి పరిష్కరిస్తామన్నారు. గ్రామసభలో 24 ధరఖాస్తులు రాగా అందులో విస్తీర్ణం మార్పులకు 16, సబ్డి విజను 3, పట్టాదారు పాస్పుస్తకం కొరకు 5ధరఖాస్తులు ఉన్నట్టు తహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. సర్పంచ్ త్రిపురం శ్రీ లక్ష్మి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివరామ ప్రసాద్, ఆర్ఐ యతేంద్రులు, వీఆర్వో అమ్మిలేశ్వరరావు పాల్గొన్నారు.

విజేతలతో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల అధినేత మాదల సుబ్రమణ్యేశ్వరరావు

కరాటే పోటీల్లో 'శ్రీవిశ్వశాంతి' విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజయవాడ పటమటలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జేకే గోజు రి యూ కరాటే అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 23 నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. అండర్ -14 విభాగంలో సీహెచ్ లలిత్నాగసాయి ప్రథమ స్థానం, కటా విభాగంలో తృతీయ స్థానం, అండర్ -17 విభాగంలో మిలను కుమార్ ప్రధమస్థానం, అండర్ -17 బాలికల విభాగంలో తాన్యా ఆస్థా ప్రధమస్థానం సాధించారు. బహుమ తులు గెలుచుకున్న విద్యార్థులను, కరాటేకోచ్ పి.రామకృష్ణను విద్యా సంస్థల అధినేత మాదల సుబ్రమణ్యేశ్వరరావు, ఎగ్జి గ్యూటివ్ డైరెక్టర్లు మాదల సూర్యశే ఖర్, సుష్మా అభినందించారు.

గ్యార్మీ పండుగ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 11వ వార్డులో గ్యార్మీ షరీఫ్ జెండా పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. 11 వార్డులోని షాహేనూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గార్మీ షరీఫ్ జెండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం ప్రసాద్, జగన్‌మోహనరావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, కడియాల గణేశ్, పోలాసి ఉమా, శేషు, కమిటీ సభ్యులు యసీన్, బాజీ, సయ్యద్ జబిన్ పాల్గొన్నారు.

సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శిగా తిరిగి నాగేంద్ర ప్రసాద్ ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శిగా మేకల నాగేంద్ర ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ పట్టణ మహా సభ తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పంతంగి తులసీరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులు 11 మందితో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. నాగేంద్ర ప్రసాద్ కార్యదర్శిగా తిరిగి రెండోసారి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, మోటూరి చింతయ్య, షేక్ నాగుల్ మీరా, వెంకటేశ్వరరావు, మరకాల రాము, చెరుకు సత్యనారాయణ, తులసీరాణి, చప్పిడి సురేష్ ఎన్నికయ్యారు.

తీర్మానాలు

తిరువూరు నగర పంచాయతీలోని వ్యవసాయ కార్మికులకు కూడా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, పట్టణంలో పక్కా డ్రైనేజీ నిర్మించి మురుగునీటి పారుదల జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిత్యం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలను, కోతులను, అవులను నివారించాలని, దేవాలయ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించాలని, టిట్కో గృహ సముదాయాల నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేసిన తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మహాసభకు హాజరై జనవరి 3,4,5 తేదీల్లో తిరువూరులో జరిగే పార్టీ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పాడి రైతులతో ముఖాముఖి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు బిఎంసి పరిధిలోని మల్కాపురం, ఇందుగుపల్లి పాల సహకార సంఘాలలో సోమవారం పాడి రైతులతో కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ వారు రూ.350 విలువ గల మేలు జాతి సెమెన్ రూ.50 రూ.లకే అందిస్తున్నామని, ఎక్కువ పాలు ఇచ్చే పశుసంపదను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జిల్లా యూనియన్ యంత్రాంగం పని చేస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో తిరగబొళ్లుతున్న పశువులను గుర్తించి వాటిని చూడి కట్టించటానికి తగిన చర్యలు తమ యూనియన్ ఆధ్వర్యంలో ఉన్న పశు వైద్యాధికారులు, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటారని దానికి రైతులు సహకరించాలని కోరారు. కేవలం సెమెన్ కొరకే సంవత్సరానికి 2 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు చెరుకూరి లవయ్య, ట్రస్ట్ సభ్యులు ఇంజం రామారావు, క్లస్టర్ మేనేజర్ నరేష్, ఆయా పాల సంఘాల అధ్యక్షులు చావా వీరమాత, ఎం.శ్రీనివాసరావు, సూపర్ వైజర్ కె.వి.రమణ, సెమెన్ వర్కర్ కోటేశ్వరరావు నాయక్, వేతన కార్యదర్శులు ఎన్.శ్రీనివాసరావు, ఎస్ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న దృశ్యం

మెరుగైన వైద్యానికి కృషి : ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి, కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ జయప్రకాష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక ఎ సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. పాలిథిన్ సంచుల్లో పత్తిని తేవద్దని జూట్ సంచుల్లో పత్తిని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పత్తికి క్వింటాకు రూ.7,521 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. తేమశాతం 8 శాతం ఉన్నప్పుడే ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర చెల్లింపు ఉంటుందన్నారు నరసింహారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, జిల్లా సమైక్య సెక్రటరీ షేక్ నజీముస్, తెలుగుదేశం పార్టీ నాయకులు గెల్లా వైకుంఠేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటుపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మెప్మా కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు హక్కు ఎలా నమోదు చేయించాలి అనే దానిపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ కృష్ణ -గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు గడువు ఈనెల (నవంబర్) 6 వ తేదీ వరకు మాత్రమేనని అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 18 పూర్తి చేయడంతో పాటు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్ కాపీ పై గజిటెడ్ అధికారితో సంతకం చేయించి జతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట

అధ్వానంగా ఉన్న రోడ్లు బాగుచేయాలని ధర్నా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగర పాలకులు, అధికారులు పన్నుల వసూలుపై చూపే శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పించడంలో పెట్టడం లేదని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక పాతబస్తి చిట్టినగర్ పరిధిలోని టేనర్ పేట ప్రాంతంలో 46, 47 డివిజన్లను అనుసంధానం చేసే ప్రధాన రహదారి పునఃనిర్మాణం పనులు పూర్తి చేయాలని, తాగునీటి ఎద్దడి నివారించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సర్కిల్-1 కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కిందట తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం టేనర్ పేట అడ్డ రోడ్ తవ్వ వదిలేశారని చెప్పారు. బుడమేరు వరద వల్ల ఆ మట్టి కొట్టుకుపోయి గోతులు ఏర్పడిందన్నారు. కృష్ణానదికి, హెడ్ వాటర్ వర్క్స్‌కు కూతవేటు దూరంలో ఉన్న టేనర్ పేట నుంచి భీమనవారిపేట వరకు ఉన్న ప్రాంతాల్లో నవంబరులోనే తాగునీటి ఎద్దడి రావడం సిగ్గు చేటని జి.కోటేశ్వరరావు విమర్శించారు. ఆయా సమస్యలపై సర్కిల్ -1 కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తనకు వినతిపత్రం అందజేశారు. సహాయ కార్యదర్శులు, కార్యదర్శి వర్గ సభ్యులు, 46 డివిజన్ కార్యదర్శి కె.శివయ్య, 48 డివిజన్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

2 కె పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : ఫన్టాస్టిక్ 2కె పోటీల్లో తిరువూరు ఎస్ఎల్ఆర్ ప్రతిభ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీల్లో తమ విద్యార్థి ఈశ్వర్ పెయింటింగ్‌లో ప్రథమ, హుసేన్, యూనిస్‌లకు స్పీలిట్ పర్సనాలిటీలో యింటింగ్‌లో ద్వితీయ బహుమతి, పిక్చర్ పర్ఫెక్ట్‌లో పాల్, దినేష్‌కు, నజీమాకు డిబేట్ లో ద్వితీయ బహుమతి లభించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల డైరెక్టర్ ఎల్.ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

గురుకుల పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -తిరువూరు : ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. తిరువూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం తిరువూరు ఎంఎల్ఎ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలు అందుతున్నాయా, భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఆయనే స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల డార్మెటరీ, వంటగది తనిఖీచేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలూ కల్పిస్తోందన్నారు. ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ఉన్నత విద్యార్థిగా ఎదగాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత ఎలా సాధించాలో ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటిరెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు కుట్టు మిషన్ సోమవారం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన వెన్సో ట్రస్ట్ ద్వారా జీవనోపాధి కోసం రూ.10వేలు విలువగల కుట్టు మిషన్‌ను రమాదేవికి అందజేసినట్లు సేవా సంఘం అధ్యక్షులు అధ్యక్షులు చామర్తి రాంబాబు తెలిపారు. తిరువూరులో ఒక పేద విద్యార్థికి 2025-26 విద్యా సంవత్సరానికి కావాల్సిన బట్టలు, నోట్ బుక్స్ ను, స్టడీ మెటీరియల్స్ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూమాటి వెంకట రామాచా ర్యులు, తూముల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోగికి రూ.5.50 లక్షలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అనారోగ్యంతో విజయవాడలోని అంకుర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి రూ.5.50లక్షలు ఎల్‌ఓసి చెక్కు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. పట్టణంలోని రంగస్వామి బజారుకు చెందిన బిల్లకంటి కార్తీక్ నిరుపేద కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముందస్తుగా వైద్యానికి అవసరమైన మొత్తాన్ని సిఎం సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు.

ఏకరూప దుస్తులు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 40 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ దుస్తులను అందజేశారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : కన్నెవీడు గ్రామంలో సోమవారం డాక్టర్ కెఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుతరాజు ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నూనె గింజలు, పప్పు ధాన్యాల అభివృద్ధి చెందిన రకాలు నూతన సాంకేతికతను సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనల ద్వారా తీసుకు వెళ్లడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వేరుశనగలో అభివృద్ధి పరిచిన రకాలైన కదిరి-6, నిత్య హరిత విశిష్ట రకాలను ఈ కార్యక్రమం ద్వారా రైతుల చేరువలోకి తీసుకువెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.ప్రభావతి, డాక్టర్ ఎన్.రాజశేఖర్, డాక్టర్ ఐ.వెంకట్ రెడ్డి, డాక్టర్ టి.జస్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం : సిడిపిఒ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వీరులపాడు మండలం జుజ్జూరు-6 అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాండ్ల పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఒ భాగ్య రేణుక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ-ఈ మహిళ పోస్టుకు 2024 జులై 1వ తేదీకి 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు మహిళ పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలని విద్యా అర్హత, నివాసం, కులం ఆధార్ జిరాక్స్‌తో నందిగామ ఐసిడిఎస్ కార్యాలయంలో 8న 5 గంటల లోపు అందజేయాలని సిడిపిఒ భాగ్య రేణుక తెలిపారు.

కళ్యాణ మండపానికి శంకుస్థాపన



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నగరంలో యాదవ కళ్యాణ మండపం నిర్మాణం ఎన్నో సంవత్సరాల కలని అది నెరవేరుతోందని, తన వంతుగా 25 లక్షల రూపాయలు సమకూరుస్తానని, వచ్చే కార్తీక మాసంలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నగరంలోని బలరామునిపేట గాంధీనగర్ పాఠశాల సమీపంలో రూ. 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో తాత్కాలిక అంచనా వ్యయంతో నిర్మించనున్న యాదవ కళ్యాణ మండపాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎంపీ వల్లభనేని బాలశౌరిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కళ్యాణ మండపం పూర్తి చేయుటకు 3 కోట్ల రూపాయలు అవసరం ఉందని, ఇందుకోసం బీసీ కార్పొరేషన్ నుండి మరో ఒకటిన్నర కోటీ రూపాయలు మంజూరు అయ్యేలా తన వంతు కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రెడ్డి కష్ణ యాదవ్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో లాభాలు

ఉద్యాన శాఖ అధికారిణి జల్లి కీర్తిదేవ్

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆయిల్ ఫామ్ సాగుద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునని పామర్రు ఉద్యాన శాఖ అధికారిణి జల్లి కీర్తిదేవ్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డ ఉండవల్లి ఆగ్రోస్ పామ్ ఆయిల్ నర్సరీ మొక్కలను సందర్శించి పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఉద్యాన శాఖ, ఉండవల్లి అగ్రోస్ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కష్ణాజిల్లా ఆయిల్ ఫామ్ సాగుకు అను కూలంగా ఉందని అన్నారు. ఈ పంట వేసిన రైతులకు లాభాలు రావడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. ఐదు ఎకరాల్లోపు అయిల్ పామ్ సాగు చేసే రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి 90శాతం సబ్సిడీ, ఐదు ఎకరాలు పైన ఉన్న రైతులకు యాభైశాతం సబ్సిడీని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సబ్సిడీ అందిస్తారని ఆమె తెలిపారు. కష్ణాజిల్లాలో నూతనంగా అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, ఘంట సాల, మొవ్వ, పమిడిముక్కల మండలాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. ఉండవల్లి ఆగ్రోస్ జనరల్ మేనేజర్ బి.హరికష్ణ మాట్లాడుతూ నూతనంగా ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహించడం కోసం కొత్తగా పామాయిల్ పంటను వేసే రైతులకు ఉండవల్లి ఆగ్రోస్ కంపెనీ మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తామ చెప్పారు.

హోటల్ రామకృష్ణ ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలోని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ పక్కన రోడ్డులో నూతనంగా నిర్మించిన హెూటల్ రామకృష్ణ గ్రాండ్ (డీలక్స్ రూమ్స్, ఏసీ రూమ్స్, డార్మెటరీ, లాకర్ రూమ్స్)ను సోమవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెూటల్ వ్యాపారవేత్తలు విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా, విస్సంశెట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అరటి ధర పైపైకి...

ప్రజాశక్తి-గన్నవరం : కార్తీకమాసం కావడంతో అరటి పండ్ల ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. అరటిపండ్లు.. ఆ మాటెత్తితే సామాన్యుడు ఉలిక్కిపడు తున్నాడు. మొన్నటి వరకు సామాన్యుడి పండుగా పేరుగాంచిన అరటి ధర నేడు చుక్కలనంటుతోంది. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాలు, పూజల్లో అరటి పండు ప్రధానపాత్ర వహిస్తోంది. విందు భోజనాల్లో ఎన్ని రకాలు వడ్డించినా చివరగా అరటిపండు లేకపోతే తృప్తిగా ఉండదంటారు. అలాంటి పండు ధర క్రమంగా రెండు నెలలుగా కొండెక్కి కూర్చొంది. డజన్ రూ. 20గా ఉన్న పండ్లు నేడు రూ. 80 లకు పైగా అమ్ముతున్నారు. కాస్త పెద్ద సైజు కాయలు డజను రూ. 80 వెచ్చించాల్సి వస్తోంది. ముహూర్తాలు, ప్రస్తుతం వివాహ శుభకార్యాలు లేకపోయినా అరటిపండ్ల ధర ఈ స్థాయిలో ఉంటే ఈనెల 4వ తేది నుంచి శ్రావణమాసం రావడం, నెలాఖరు వరకు వరుస ముహూర్తాలు ఉండడంతో మరింత ప్రియం అయ్యే అవకాశం ఉంది.

ధర 'పండు'తోంది : సెప్టెంబర్ వరకు డజన్ రూ. 30గా ఇంటింటికి తిరిగిన అరటిపండ్ల వ్యాపారులు అక్టోబర్ నుంచి క్రమంగా కనుమరుగయ్యారు. కేవలం గన్నవరం లోనే 40కు పైగా ఉన్న అరటిపండ్లు విక్రయించే బండ్లు నేడు నాలుగో శాతానికి పడిపోయాయి. ముఖ్యంగా కూడళ్లలో అరటి పండ్ల వ్యాపారాలే అధికంగా కనిపించేవి. ప్రస్తుతం బండ్లు కిక్కిరేసి ఉండే బస్టాండు లాంటి ప్రాంతంలో కూడా నాలుగైదుకు మించి అరటిపండ్ల బండ్లు కనిపించడం లేదు. కొనుగోలుదారుడు తప్పనిసరి వెళిన కూడా తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లినా కూడా పండ్లలో నాణ్యత కనిపించదు. ఇంతకుమించి మంచి సరుకు రావడం లేదని, అసలు తోటల నుంచి దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని, ఒకటి, రెండు మినహా సాగు, తోటలు తగ్గాయని విక్రయదారుడు పేర్కొంటున్నారు. గతంలో అరటిపండ్ల ధర ఇంత లేదని, ఇప్పుడు ఒక్కసారిగా రూ. 100లుగా తిష్ట వేసుకుని కూర్చొవడం తమకు కూడా ఇబ్బందిగా ఉందని, రోజూ 200- 400 డజన్ల పండ్లు అమ్మే తాము ఇప్పుడు 20 డజన్లు కూడా అమ్మలేక పోతునట్లు వ్యాపారులు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు నుండి రామకష్ణాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు 72 లక్షల రూపాయ లతో జరుగుతున్నాయి. ఈపనులను మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. బండే శ్రీనివా సరావు, గోగినేని సోమ శేఖరరావు పిల్లి మల్లికార్జునరావు, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రరావు, కడవకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-నాగాయలంక : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాపరిషత్ స్థాయి వ్యాసరచన పోటీలో నాగాయలంకలోని స్కాలర్స్ హైస్కూల్‌లో చదువుతున్న సునిధి పట్నాయక్ మొదటి స్థానం సాధించార న్నారు. ఆమె గతంలో మండల స్థాయి పోటీలో కూడా విజయం సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ అన్నారు.

రబీ పంటకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో ఈ సీజన్లో రబీ పంటకు అనుమతులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు సోమవారం మీ కోసంలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డికె బాలాజీని కలసి వినతి పత్రం అందజేశారు. బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో పెడన, బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాలు, మచిలీపట్నం మండలంలో పెద్దపట్నం పరిధిలో సుమారు నలభై వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం కావడం వల్ల గత నాలుగు సంవత్సరాల నుంచి రబికి వరి పంట అనుమతులు లేనందున అపరాలు ముఖ్యంగా మినుములు తప్పనిసరి పరిస్థితుల్లో వేసుకున్నారని, దాదాపు 90 శాతం భూముల్లో సాగు చేస్తున్న రైతులకు గాని, కౌలు రైతులకు గాని కనీస ఖర్చులు రాక నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో ఈ రబీ పంటకు వరి సాగుకు అనుమతులు ఇవ్వాలన్నారు. అలాగే 2023-24 సంవత్సరం సంబంధించి చాలా మంది రైతులకు, కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నష్టపరిహారం, బీమా పరిహారం ఇవ్వవలసిన వారికి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పుప్పాల నరసింహారావు,పి.జ్యోతి గణేష్, కంఠంనేని మురళీ మోహన్ లు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం అవనిగడ్డ ఏడవ వార్డులోని షాదీఖానాలో టిడిపి మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ అనేక సంస్కరణలు పార్టీలు అమలు చేస్తున్నారని అందులో భాగంగానే వంద రూపాయలు సభ్యత్వం కడితే ఐదు లక్షల బీమా కల్పిస్తున్నట్లు చెప్పారు. నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, కనకదుర్గమ్మ అమ్మవారి టెంపుల్ సభ్యురాలు విశ్వనాథపల్లి పాప, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

వరద బాధితులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణం, నియోజకవర్గంలోని వరద బాధితులను ఆదుకొని, ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం చేరేలా చేయాలని శాసనసభ్యుల కార్యాలయంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి, మండల తహాశీల్దార్ కార్యాలయంలోనూ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ నియోజకవర్గ కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల జగ్గయ్యపేట పట్టణంలోని కొన్ని కాలనీలు నీట మునిగి, ఫ్రిజ్లు, మోటార్లు, వాహనాలు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోయి, ప్రతి కుటుంబంలోనూ రూ.50 వేల నుండి లక్ష వరకు నష్టం జరిగిందన్నారు.

కొండలమ్మను దర్శించుకున్న మంత్రి, ఎంపి

ఎంపి, మంత్రికి అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణలు సోమవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రములు, చిత్రపటాన్ని, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, యం సుబ్రహ్మణ్యం, రాంబాబు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం : వేమవరంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి శ్రీ కార్తికేయ పెట్రోల్ బంకును రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యజమానులు పామర్తి రాజా, బాలం జితేందర్‌ను అతిథులు అభినందించారు.

వినతిపత్రం అందజేత : కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఎంపీ బాలశౌరికి స్థానిక ఎన్టీఆర్ కాలనీ వాసులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఇప్పటివరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కాలేదని ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ దష్టికి టిడిపి నాయకులు వల్లభనేని రంగబాబు, సాయి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

పెట్రోల్ బంక్ ప్రారంభిస్తున్న దృశ్యం

నందిగామలో యూకో బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డులో ఎంఎస్ బిల్డింగ్‌లో నూతనంగా భారత ప్రభుత్వ రంగ సంస్థ యూకో బ్యాంక్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని యూకో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సిఇఒ అశ్వని కుమార్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా యూకో బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎన్.శ్రీకాంత్, డిప్యూటీ జోనల్ మేనేజర్ శశి భూషణ్, ఎజిఎం సయ్యద్ ఇలియాస్ భాష, చీఫ్ మేనేజర్ జగదీష్ ,జోనల్ ఆఫీస్ నుండి కీర్తి కాంత్ మరియు పలువురు బ్యాంక్ ప్రముఖులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఏ గోపి మాట్లాడుతూ నవంబర్ 4న దేశవ్యాప్తంగా పది యూకో బ్యాంకు బ్రాంచీలను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు యూకో బ్యాంకు అందించే సేవలను ఉపయోగించుకోవాలని, తక్కువ వడ్డీ రేటుకు అన్ని రకాల లోన్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రత్యేక లాకర్ వసతి ఉందని అవసరమైన వారు బ్యాంకులో సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బ్యాంకు అధికారులు, స్థానిక బ్యాంకు సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

యాప్‌ల భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి - నందిగామ : ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలని పిఆర్‌టియు పత్రికా ప్రధాన కార్యదర్శి గడ్డం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సోమవారం జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ ఆధ్వర్యంలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదుతో పాటు ఉపాధ్యాయ సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యా బోధనేతరుల పనులను తగ్గించాలని విద్యాబోధనకు ఆటంకం కలిగించే వివిధ రకాలైన యాప్ లను తొలగించాలని నారాయణరావు కోరారు. జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల చట్టం తీసుకురావడం స్వాగతిస్తున్నామని ఈ వేసవికాలం నాటికి 117 జీవో ని రద్దు చేసి తగనుగుణంగా రేషనైజేషన్, ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలని అనంతరం డిఎస్‌సి ద్వారా నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావూరి స్వామి,మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి మార్కపుడి ప్రభాకర్ రావు, పటాపంచల రామారావు,జిల్లా ఉపాధ్యక్షులు ముల్లంగి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాధాకృష్ణమూర్తి, ఆరుద్ర కొండ, వెంకటేశ్వర నాయక్, అల్లూరి శీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలలో భాగంగా సమాజంలో అవినీతి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం నగరంలో అవగాహనా ర్యాలీని నిర్వహించింది. బ్యాంకు సర్కిల్ కార్యాలయం వద్ద ర్యాలీ జరిగింది. కామయ్యతోపు సెంటర్ వద్ద నుండి ఫ్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్కిల్ హెడ్ డిజిఎం అభిజిత్ సిన్హా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారను. అనంతరం మాట్లాడుతూ సమాజంలో అవినీతి నిర్మూలన కార్యక్రమంలో తమ బ్యాంకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.

టెట్‌లో 'ప్రతిభ' కోచింగ్ సెంటర్‌కు ప్రథమస్థానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జులైలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెట్ – 2024 (టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు) పరీక్షా ఫలితాల్లో నగరంలోని ప్రతిభ కోచింగ్ సెంటర్ విద్యార్థిని కె.వి.దుర్గా భవానీ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు సంస్థ డైరెక్టర్ జంపాన సుధాకర్ తెలిపారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన దుర్గా భవానీ అభినందన సభ సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్, డియస్సీ, ఇతర ఉపాధ్యాయ పరీక్షలు, గ్రూప్ పరీక్షల్లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోప్రతిభను చాటుతున్నారన్నారు. సోమవారం విడుదలైన టెట్ – 2024 ఫలితాలలో తమ విద్యార్థి కె.వెంటక దుర్గా భవానీ హాల్‌టికెట్ నెంబర్ (టిఇటి7240366) 150 మార్కులకుగాను 148.36 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అదే విధంగా 140పైన మార్కులు 16 మంంది విద్యార్థులు, 130పైన మార్కులు 43 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 2024 ఫిబ్రవరి టెట్‌లో కూడా విజయవాడ ప్రతిభ కోచింగ్ సెంటర్ నుండి మొదటి ర్యాంకు

సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది సమాజంలో మంచి వ్యక్తులను తయారుచేసే గురువు స్థానంలోతమ విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందని తెలిపారు. అనతరం మొదటి స్థానం సాధించిన దుర్గా భవానీ మాట్లాడుతూ తన చిన్నప్పటి నుండి టీచర్ కావాలనే కోరిక ఉండేదన్నారు. తన తండ్రి తాపీ పనిచేస్తుంటారని తాను అనుకున్న లక్ష్యం కోసం పూర్తి సహకారం అందించారని ఈ సందర్భంగా ప్రతిభ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు సీతారామిరెడ్డి, కిషోర్ పలువురు పాల్గొన్నారు.

పెట్రేగిపోతున్న రేషన్ మాఫియా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

లోగుట్టు పెరుమాళ్ళకెరుక అన్న చందాన తయారైంది రేషన్ మాఫియా పరిస్థితి. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా బరితెగించిన రేషన్ మాఫియా, అన్ని మండలాల్లో ఇదే తీరున వ్యవహరిస్తున్నారని, భారీ ఎత్తున రేషన్ బియ్యం కొని అధిక ధరకు అమ్మి అక్రమార్జనకు పాల్పడుతున్నట్లుగా పలుమార్లు, పలుచోట్ల వినవస్తుంది. రేషన్ దందాపై ఆడియో రిలీజ్ కావడం ఊతమిస్తుంది. దీనిపై మండలంలో రేషన్ బియ్యంతో వ్యాపార దందా కోసం ప్రయత్నిస్తున్న మూలపాడు టిడిపి గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు చెందినదిగా చెబుతున్న ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ, హాట్ టాపిక్‌గా మారి అందరికీ చర్చనీయాంశంగా మారింది. 'వైసిపి వారికి ఇవ్వొద్దు, తనకే రైస్ ఇవ్వాలి' అంటూ సుతి మెత్తగా బెదిరింపులు చేసిన వ్యాఖ్యలు గతంలో కూడా రేషన్ దందా నడిచింది అనే విధంగా ఉన్నాయి. అంత నిర్భయంగా ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, తహశీల్దార్‌లకు మేనేజ్ చేశానని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పలు అనుమానాలకు తావిచ్చింది.

బియ్యం అక్రమంగా తరలిస్తే దాడులు : తహశీల్దార్

ఆడియో విడుదలపై తహశీల్దార్‌ను వివరణ కోరగా ఇలాంటి వన్నీ అవాస్తవాలని కొట్టిపడేశారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వారిపై దాడులు తప్పవన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు చేపడతామన్నారు.

పాత సామాను దుకాణానికి పాఠ్య పుస్తకాలు

ప్రజాశక్తి - విసన్నపేట : మండలంలోని పాఠశాలలకు పంపగా మిగిలిన పాఠ్యపుస్తకాలను పాత ఇనుప సామాను దుకాణంలో కి తరలించారు. మిగులు పుస్తకాలు బుక్ డిపోకి చేరవలసి ఉండగా పాత ఇనుము దుకాణానికి తరలింపు విషయాన్ని తెలుసుకున్న ఎంపిడిఒ రాట్నాల తిరిగి ఆ పుస్తకాలను ఎంఇఒ సుధాకర్‌తో మాట్లాడి ఎంఇఒ కార్యాలయానికి రప్పించారు. దీనిపై ఎంఇఒను ప్రశ్నించగా పాత పుస్తకాలు చెదలు పట్టడంతో ఇనుము కొట్టుకు తరలించామని, వాటిలో మంచి పుస్తకాలున్నట్లు గమనించలేదని తెలిపారు. దీనిపై ఎంపిడిఒ స్పందిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇలాంటి పనికి పూనుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని పాఠ్యపుస్తకాలను పక్కదోవ పట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పుస్తకాలను పరిశీలిస్తున్న దృశ్యం

స్వేచ్ఛ, ప్రజారోగ్య వేదిక ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మొఘల్‌రాజపురం, బందిల దొడ్డి సెంటర్‌లో స్వేచ్ఛ, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. శిబిరంలో పిల్లల, పెద్దలను వైద్యులు పరీక్షించి మందులు అందించారు. వైద్య సూచనలు చేశారు. వందమందికి పైగా రోగులు క్యాంప్‌లో సేవలను పొందారు. ఈ సందర్భంగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రమైన పౌష్టికాహారం, స్వచ్ఛమైన మంచినీళ్ళు, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం చిన్నారులతో, రోగులతో ముచ్చటించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. జనరల్ సర్జన్ డాక్టర్ బి.శ్రీ హర్ష వైద్యులు డాక్టర్ కీర్తి, డాక్టర్ వి.సుమ నిత్య, డాక్టర్ కె.పద్మావతి, డాక్టర్ బి.సంపత్, వైద్య విద్యార్థులు ప్రేమ్ చంద్, ఎస్ .కే ఆశియా, సుజిత, హష్మీ వైద్య సేవలు అందించారు. స్వేచ్ఛ స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీపతిరాయ్, నిహారిక, జాన్, తేజ, ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్, బి.లీలా సుందరి, జి.శ్రీధర్ తదితరులు క్యాంప్‌ను పర్యవేక్షించారు. స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

లింగ్విస్టిక్స్ ల్యాబ్ ఏర్పాటు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్, గార్డెన్ సిటీ యూనివర్శిటీతో కలిసి 'శామ్‌సంగ్ స్టూడెంట్స్ ఎకో సిస్టమ్ ఫర్ ఇంజినీర్డ్ డేటా ల్యాబ్‌'ని ఏర్పాటు చేసినట్లు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మోహనరావు గొలి తెలిపారు. నగరంలోని శామ్‌సంగ్ షోరూంలో సోమ వారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. విద్యార్థులు, అధ్యాప కులకు ఎఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుందని అన్నారు. శామ్‌సంగ్ ఇప్పటికే రెండు ల్యాబ్‌లు కర్ణాటకలో, రెండు ల్యాబ్‌లు తమిళనాడులో ప్రారంభించిందని, ఎఐ, డేటా సంబంధిత ప్రాజెక్టులలో 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులను నిమగ్నం చేసిందన్నారు. 'గార్డెన్ సిటీ యూనివర్సిటీతో తమ వ్యూహాత్మక భాగస్వామ్యం తమ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడంలో భాగంగా, వినూత్న ఉత్పత్తులను రూపొందించడంలో కొత్త అవకాశాలను అన్వేషిస్తుందని తెలిపారు.

400 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలో మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిమ్రా ఆసుపత్రి వారి ద్వారా 400 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు మల్లాది ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా మథర్ సర్వీస్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు, టిడిపి నాయకులు గోగులమూడి రవీంద్ర రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మజ్దూర్ యూనియన్ మధిర బ్రాంచ్ ఆధ్వర్యంలో మఠంపల్లి సెక్షన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జగ్గయ్యపేట రైల్వే స్టేషన్‌లో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న మజ్దూర్ యూనియన్‌ను వచ్చే గుర్తింపు ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ పలు బ్రాంచిల సెక్రెటరీలు సంపత్‌రావు, యుగంధర్, అంజయ్య, చైర్మన్ వెంకట్, సిసియాస్ డెలిగేట్స్ కిరణ్, కిషోర్, శ్రీనివాస్, వినయ్, కృష్ణ, చారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల సమస్యలను పరిష్కరించాలి: ఎంఎల్ఎ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ :

రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారిని విజయవాడ కార్యాలయంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం కలిశారు. నందిగామ నియోజకవర్గంలోని పలు రోడ్ల ప్రధాన సమస్యలను చర్చించి తక్షణమే వాటిపై దష్టి కేంద్రీకరించి ప్రజల అసౌకర్యాలను తీర్చే దిశగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.